WANTED

ప్రభాత సూర్యుడు

E-mail: upendrabbk@gmail.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు ఈ నెంబర్ లో సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

ఎడిటర్
చెరుకు ఉపేందర్
70326 93467



RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu


# ప్రభాత సూర్యుడు


నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

సంపుటి : 01 | సంచిక : 309 | హైదరాబాద్ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం 09-05- 2024 | పేజీలు : 4 | వెల : రూ. 5/-




2వ పేజీలో...

## రాజన్న సేవలో మోడీ

వేములవాడ, ప్రభాత సూర్యుడు: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలోభాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చారు. వేములవాడ, వరంగల్ లలో నిర్వహించే బహిరంగ సభలలో ప్రసంగించారు. బుధవారం ఉదయమే హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన రాజ్‌భవన్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకున్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని కోడెమొక్కులు తీర్చుకున్నారు. ప్రధాని మోడీ ఆలయ విశేషాలు అడిగి తెలుసు కున్నారు. ప్రధాని మోడీకి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు.





## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో కోతకు

# కాంగ్రెస్ కుట్ర

2వ పేజీలో...

### డబుల్ ఆర్ టాక్స్‌కు చరమగీతం పాడుదామని మోడీ పిలుపు

వేములవాడ/హన్మకొండ, ప్రభాత సూర్యుడు: రాష్ట్రంలో మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో 400 సీట్ల టార్గెట్‌లో భాగంగా తెలంగాణలో అత్యధిక ఎంపి సీట్లు గెలవడమే లక్ష్యంగా బిజెపి ప్రచారం ఉధృతం చేసింది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ తెలంగాణలో సుడిగాలి ప్రచారం చేపట్టారు. మంగళవారమే హైదరాబాద్ చేరుకున్న ప్రధాని మోడీ గురువారం ఉదయం వేములవాడ, హన్మకొండల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై విమర్శల దాడి పెంచారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని తమపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేగాకుండా కాంగ్రెస్ రిజర్వేషన్లపై కుట్రలు చేస్తోందని ప్రజలను హెచ్చరించారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోత పెట్టి ముస్లింలకు ఇవ్వాలని చూస్తోందని, ఈ విషయంలో ఈ వర్గాలుఅప్రమత్తంగా ఉండాలనిహెచ్చరిక చేశారు. ఇలాంటి రిజర్వేషన్లు ఎలా సాధ్యమని ప్రశ్నించారు.



## మార్మోగుతున్న..

# హైదరాబాద్ పేరు

### బిజెపికి ప్రతిష్టాత్మక సీటుగా నగరం

### మాధవీలత ప్రచారంతో..

### ఓవైసీకి ముచ్చెమటలు

2వ పేజీలో...

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు: ఎవరీ మాధవీలత..అన్న దగ్గర నుంచి ఇప్పుడు జాతీయస్థాయిలో ఆమె పేరు మార్మోగుతోంది. నెటిజన్లు ఆమె గురించి తెగ సర్చ్ చేస్తున్నారు. అన్నింటికీ మించి గతంలో ఎప్పుడూ లేనంతగా హైదరాబాద్ ఎఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ చెమటోడుస్తున్నాడు. మొత్తంగా ఇప్పుడామె అసద్ ప్రత్యర్థి అని అర్థం అయివుంటుంది. మరో నాలుగు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల వేళ హైదరాబాద్ నుంచి బిజెపి నిలబెట్టిన మాధవీలత దేశం దృష్టిని ఆకర్శించారు. ఇక హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై బీజేపీ దృష్టి సారించింది. ఏ ఎన్నికల్లోనూ పెద్దగా పట్టించుకోని పార్టీ ఈసారి మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అగ్రనేతలు, కేంద్ర మంత్రులు కూడా ఇక్కడ అభ్యర్థికి మద్దతుగా ప్రచారానికి వస్తున్నారు. మజ్లిస్‌కు కంచుకోటగా నిలిచిన హైదరాబాద్ సెగ్మెంట్‌లో పాగా వేయాలనే లక్ష్యంతో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది.



2వ పేజీలో...

## బాచుపల్లిలో విషాదం..

# రేవంత్ ఆరా

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు: హైదరాబాద్ సమీపంలోని బాచుపల్లిలో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న గోడ కుప్పకూలింది. ఈ నిర్మాణం సమీపంలో ఉన్న ఏడుగురు ఈ శిథిలాల్లో చిక్కుకొని ప్రాణాలు వదిలేశారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో ఈ విషాదం జరిగింది. స్థానికంగా ఓ బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారు. అందులో పని చేసేవాళ్ల కోసం ఓ షెడ్ ఏర్పాటు చేశారు. అయితే రాత్రి కురిసిన వర్షానికి ఆ నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ సెంట్రింగ్ రాడ్స్ ఒరిగిపోయాయి. దీంతో అవి ఒక్కసారిగా పక్కనే కార్మికులు ఉంటున్న షెడ్‌పై పడ్డాయి. షెడ్‌లో ఉన్న వారిపై ఒక్కసారిగా స్లాబ్ సెంట్రింగ్ రాడ్లతో పడినందుకు వాళ్లెవరూ బయటకు రాలేకపోయారు. దీంతో పెను ప్రమాదం జరిగింది. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న పోలీసులు, జీహెచ్ఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి.



2వ పేజీలో...

## అరచేతిలో వైకుంఠం చూపిన

# కాంగ్రెస్

### మోసపూరిత హామీలతో గద్దెనెక్కారు

### 12 ఎంపి సీట్లు గెలిపిస్తే మళ్లీ కెసిఆర్ చక్రం తిప్పుతారు

### నాగర్ కర్నూల్ ప్రచారంలో కెటిఆర్

నాగర్‌కర్నూల్, ప్రభాత సూర్యుడు: కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపితే మన ప్రజలు మోసపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చేతకాని ఎన్నో హామీలు ఇచ్చారని.. మహిళలకు రూ.2500, పెద్ద మనుషులకు రూ. 4 వేలు, తులం బంగారం, స్కూటీలు అంటే ప్రజలు నమ్మారని అన్నారు. కాంగ్రెస్ నేతలు సహా ఇక్కడి ఎమ్మెల్యే ఆరు గ్యారంటీల్లో తాము ఐదు గ్యారంటీలు అమలు చేశామని అంటున్నాడని.. రైతుభరోసా, రుణమాఫీ, రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వచ్చినయా? అని కేటీఆర్ ప్రశ్నించారు.



## కెసిఆర్ పదేళ్ల పాలన తెలంగాణకు

# శాపం

### రాష్ట్రాన్ని అప్పలకుప్పగా చేసిన ఘనుడు

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, ప్రభాత సూర్యుడు: కేసీఆర్ అవలంబించిన, అప్పులు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేస్తామని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అత్యధిక పార్లమెంట్ సీట్లు గెల్చుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదన్నారు. ఆ పార్టీని ప్రజలు మర్చిపోయారని, అవితి వరకే గుర్తు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ ఆదేశాల మేరకు గ్రామాల్లోకి వెళ్లి ప్రతీ ఇంటిని, ప్రతీ పౌరుడుని కదిలిస్తున్నామని ఆయన చెప్పారు. గత పదేళ్ల కేసీఆర్ పాలన దారిద్రపు పాలనని షబ్బీర్ అభివర్ణించారు. తెలంగాణకు కాపలా కుక్కగా ఉంటానన్న కేసీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టు కుని దోచుకున్నారని మండిపడ్డారు. ఎంపీ కవిత భర్త పై అనేక వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని మధుయాష్కీ చెప్పారు. కవిత లిక్కర్ కేసుపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. కవిత,ఆమె భర్త పేరుపై ఉన్న ఆస్తులు ఎంతని ప్రశ్నించారు. అలాగే కవిత అపార్ట్ మెంట్ నుంచి కోట్ల విలువ చేసే విల్లాలోకి ఎలా మారారని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ ఇందుకు నిదర్శనమని అన్నారు. ఏ వ్యాపారాలు చేయకుండా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారో కేసీఆర్ కూతురు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. మియాపూర్ భూ కుంభకోణం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారని, దాని వెనకాల కేసీఆర్ అండ్ ఫ్యామిలీ ఉండొచ్చని మధుయాష్కీ ఆరోపించారు. మతం పేరుతో ప్రధాని మోడీ దేశాన్ని విభజిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు ఔటర్, పేపర్ లీకేజీ అవినీతి కుంభకోణం పై కేసీఆర్ చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ కుంభకోణంపై కేటీఅర్ ఎందుకు నైతిక బాధ్యత వహించలేదని విమర్శించారు. ఎంతమంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు వచ్చాయో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీ లాగే పార్లమెంటులోనూ కాంగ్రెస్ హవా చాటుతుందన్నారు.

## హోరెత్తుతున్న



# ప్రచారం

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీల ప్రచారం జోరందుకుంది. ఇక మిగిలింది ఐదు రోజులే కావడంతో ఎన్నికల ప్రచారం తుదిదశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే జాతీయ పార్టీల ఢిల్లీ నేతలు తెలంగాణ గల్లీలకు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలన్న లక్ష్యంతో దూకుడుగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్రంలో పర్యటించిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు ఆదివారం నుంచి విస్తృతంగా పర్యటించేలా ప్రణాళికలు ఖరారు చేసుకున్నారు. ఈనేపథ్యంలో ఆయా పార్టీల కీలక నేతలందరూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. బిజెపి తరపున ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆ పార్టీ జాతీయ అధ్యకుడు జెపి నడ్డా, కాంగ్రెస్ తరపున రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు వరుసగా రాష్ట్రంలో పర్యటిస్తారని ఆయా పార్టీల నేతలు తెలిపారు. మరో వైపు రాష్ట్రంలో కీలకమైన బిఆర్ఎస్ తరపున ఆ పార్టీ అధినేత కెసిఆర్ కూడా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో 400 సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న బిజెపి అందుకు తగినట్టుగా తెలంగాణలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవాలని భావిస్తోంది. బిజెపి తరపున ఆ పార్టీ జాతీయ నేతలు నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, ఇతర అగ్రనేతలు పలుమార్లు రాష్ట్రానికి వచ్చారు. పోలింగ్‌కు ముందు ఓటర్లను ఆకట్టుకునేందుకు మరో మారు ముందుకు వస్తున్నారు. ప్రధాని మోడీ ఈనెల 8, 10 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించి బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. నేడు అమిత్ షా, ఆరో తేదీన జేపీ నడ్డాలు రాష్ట్రానికి వస్తున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరిల్లో అమిత్ షా, పెద్దపల్లి, భువనగిరి, నల్లగొండలో నడ్డా ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు. కాంగ్రెస్ నుంచి అతిరథ మహారథులు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తరుణంలో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ ప్రచార బరిలోకి దిగుతున్నారు. నిజానికి ఈ ఎన్నికల్లో తెలంగాణలో ప్రియాంకగాంధీ కేంద్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని, వీలైనన్ని ఎక్కువసార్లు ఆమెను ప్రచారానికి తీసుకురావాలని టిపిసిసి భావించింది. కానీ, ఇతర రాష్ట్రాల ప్రచార షెడ్యూల్ కారణంగా అది సాధ్యం కాలేదు. 10వ తేదీ వరకు రాహుల్‌గాంధీ, ప్రియాంకలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా సభలు, రోడ్ షోలలో పాల్గొంటారు. నాంధేడ్ నుంచి నేరుగా నిర్మల్‌లో జరుగనున్న ఎన్నికల ప్రచార సభకు రాహుల్‌గాంధీ హాజరుకానున్నారు. అక్కడ అదిలాబాద్ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

2వ పేజీలో...

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన

# కెసిఆర్

### ప్రజాసంక్షేమం లక్ష్యంగా సాగిన పాలన

### కాంగ్రెస్ పాలనలో తిరోగమన చర్యలు

### మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి

నిజామాబాద్, ప్రభాత సూర్యుడు: రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పునరంకితం అవుతామని మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం కేసీఆర్ నెరవేర్చారని, అందుకే ప్రజల్లో కెసిఆర్ పట్ల ఆదరణ తగ్గలేదని అన్నారు.



2వ పేజీలో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# హోరెత్తుతున్న ప్రచారం

మొదటిపేజీ తరువాయి...

ఆ తరువాత అక్కడి నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అలంపూర్, ఎర్రవల్లి కూడలి వద్ద జరురగనున్న ఎన్నికల ప్రచార సభకు సాయంత్రం 5 గంటలకు రాహుల్‌గాంధీ హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 9వ తేదీన ఉదయం కరీంనగర్, సాయంత్రం 5 గంటలకు సరూర్ నగర్‌లోనూ రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు.గాంధీ రాష్ట్ర పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో తెలంగాణకు రావాల్సిన ప్రియాంక గాంధీ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. ఈ నెల 10వ తేదీన ఎల్లారెడ్డి, తాండూర్, షాద్‌నగర్‌లలో ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. వీరితోపాటు ఏఐసిఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఎన్నికల ప్రచారానికి హాజరవుతారని టిపిసిసి వర్గాలు తెలిపాయి.బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సైతం ఎన్నికల ప్రచారంలో ముందుకెళుతున్నారు. గతంలో రూపొందించిన షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈ నెల 10వ తేదీ వరకు కెసిఆర్ బస్సుయాత్ర ఉంటుందని బిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఈనెల 10వ తేదీన సిరిసిల్లలో రోడ్ షో, సిద్ధిపేటలో బహిరంగ సభతో ఆయన లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగుస్తుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఇచ్చిన హామీలను నెరవేర్చిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి...

ఈ తొమ్మిళ్ళ కాలంలో రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేశామని అన్నారు. కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరిచేర్చామని ఆయన చెప్పారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం ద్వారా 30 ఏళ్ళప్రజల ఆకాంక్షలు నెరవేరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళల వికాసమే లక్ష్యంగా పనిచేశామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ కిట్స్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు మహిళా వికాసానికి దోహదం చేసాయని చెప్పారు. గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించామన్నారు. బీళ్లుగా మారిన వేలాది ఎకరాలను మిషన్ కాకతీయ పంట పొలాలుగా మార్చి సస్యశ్యామలం చేసామని తెలిపారు. తద్వారా తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చామని చెప్పారు. అయితే ఈ పథకాలు ఇప్పుడు పడావు పడ్డాయన్నారు. కాంగ్రెస్ విచారణలు, ఎంక్వైరీలతో కాలక్షేపం చేస్తూ పనులను పక్కన పెట్టిందన్నారు. అందుకు మళ్లీ సాగు,తాగునీటి సమస్యలు ముందరికి వచ్చాన్నారు. అలాగే కరెంట్ కోతలు విపరీతంగా ఉంటున్నాయని అన్నారు. ఇవన్నీ పోవాలంటే బిఆర్ఎస్ బలంగా ఉండాలన్నారు. నిజామాబాద్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డికి ఓటేసి గెలిపించాలన్నారు.

# మార్మోగుతున్న హైదరాబాద్ పేరు

మొదటిపేజీ తరువాయి...

అందుకు అనుగుణంగా కొంత కాలంగా ఇక్కడ సేవా, ఆధ్యాత్మికంగా, ధార్మిక కార్యక్రమాలను చేపడుతున్న విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్, లతమా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలత కొంపెల్లకు టికెట్ కేటాయించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో బిజెపి గెలుస్తుందన్న ఒక టాక్ మాత్రం వచ్చింది. ఓవైసీ కూడా గతంలో లాగా ఈ ఎన్నికను తేలికగా తీసుకోలేక పోతున్నారు. కనుకుపట్టనంతగా ప్రచారంలో సాగుతున్నారు. అత్యధికంగా మైనార్టీ ఓట్లు ఉన్న ఇక్కడ బీజేపీ విజయం సాధించడం కష్టం.. గత పది పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా విజయం సాధిస్తున్న మజ్లిస్ను ఢీకొట్టడం సాహసమే అయినప్పటికీ ఇక్కడ గెలుస్తామనే ధీమాతో బీజేపీ అభ్యర్థి అడుగులు వేస్తున్నారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఎక్కువ సార్లు దాదాపు రెండు లక్షల మెజార్టీతో ఇక్కడ విజయం సాధించారు. ఇలాంటి పరిస్థితిల్లో మరొకరు ఇక్కడ విజయం సాధించడం అంత సులువు అవుతుందా? అనేది ప్రశ్నార్థకమే. మరో వైపు మజ్లిస్‌కు బద్ద శత్రువు అయినా ఎంబీటీ కూడా బరిలో నిలువలేదు. మాధవీలత నామినేషన్ దాఖలకు కేంద్ర సమాచార ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హాజరయ్యారు. ఆమెకు మద్దతుగా బేగంబజార్‌లో నిర్వహించిన ప్రచారంలో రాజస్థాన్ రాష్ట్ర మంత్రి రాజ్‌వర్థన్‌సింగ్ రాథోడ్ పాల్గొన్నారు. చార్మినార్ నియోజకవర్గంలో నిర్వహించే రోడ్డు షోలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఆ తరవాత ఇప్పుడు పాతబస్తీ మార్మోగుతోంది. ఎక్కడికి వెళ్లినా మాధవీలత అన్న పేరు కనిపిస్తోంది. ఇంత వరకు హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రులు పెద్దగా పాల్గొన్నది లేదు. ఈ సారి అగ్రనేతలు హైదరాబాద్‌కు వస్తుండడంతో చాలా ఉత్కంఠ నెలకొంది. అమిత్‌షా రోడ్డు షోకు భారీ స్పందన వచ్చింది. అటు అభ్యర్థి, ఇటు అగ్రనేతలు హైదరాబాద్ ఎన్నికను సవాల్‌గా తీసుకోవడంతో ఓవైసీకి కూడా కంటిమీద కునుకు పట్టడం లేదు. ఇసి కూడా ఇక్కడి బూత్‌లపై దృష్టి పెట్టడానికి ఓవైసీ తప్పు పట్టారు. అంటే ప్రతి ఒక్కరూ ఇప్పుడు హైదరాబాద్ వైపు చూస్తున్నారు. అన్నింటికీ మించి మాధవీలత హావభావాలు, సేవానిరతి, అనర్గళంగా మాట్లాడే తత్వం అన్నీ ఇప్పుడు పాతబస్తీలో ప్రచారాస్త్రంగా దూసుకుపోతున్నాయి. బీజేపీ మొదటి జాబితాలోనే ఆమే పేరును ప్రకటించడంతో మాధవీలత ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మినహా దాదాపు అందరు సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. నామినేషన్‌ను దాఖలు చేయడానికి ముందు నామినేషన్ పత్రాలను భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చార్మినార్ నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలసి బ్యాండ్ మేళాలతో ఆమె అట్టహాసంగా బయల్దేరి వెళ్లారు. బోగసు ఓట్లు, పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్ రోజు మజ్లిస్ అక్రమాలు పాల్పడుతుందని, వాటిని అడ్డుకుంటే ఇక్కడ విజయం సాధించడం సులువని ఆమె స్పష్టం చేస్తోంది. అలాగే మజ్లిస్ హాయంలో హైదరాబాద్ ఏం అభివృద్ధి జరగలేదని ప్రచారం చేస్తోంది. పాతబస్తీలో మజ్లిస్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో కేంద్రం సంక్షేమ పథకాల ప్రచారాన్ని చేస్తున్నారు. త్రిపుల్ తలాక్, మైనార్టీ వర్గాల కోసం ప్రధాని చేపట్టిన పథకాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, యువత ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్నింటికి మించి ఇన్నేళ్లుగా ఓవైసీ చేసిందేమిటన్న సవాళ్లతో మాధవీలత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. దీంతో దేశంలో హైదరాబాద్ నియోజకవర్గం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# బాచుపల్లిలో విషాదం.. రేవంత్ ఆరా

మొదటిపేజీ తరువాయి...

జేసీబీల సాయంతో ఏడు మృతదేహాలను వెలికి తీశాయి. మృత్యువాత పడిన వారంతా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న కూకట్‌పల్లి ఏసీపి శ్రీనివాసరావు ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. రైజ్ డెవెలపర్స్ కన్స్ట్రక్షన్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఘటన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాచుపల్లి ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. మేడ్చల్ జిల్లా బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న గోడకూలి ఏడుగురు చనిపోవడంపై సిఎం రేవంత్ రెడ్డిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సిఎం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పిదం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాచుపల్లి ఘటనపైగ్ర్భాంతి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మంగళవారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ గోడకూలి ఏకంగా ఏడుగురు కార్మికుల మృతి చెందారు. ఆరిజన్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు చెందిన ప్రాజెక్టు సైట్‌లో ప్రమాదం జరిగింది. రిటర్నింగ్ వాల్ నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డీసీపీ శ్రీనివాసరావు చెప్పారు. భవన యజమాని అరవింద్‌రెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు.మృతులందరూ ఒడిశా రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. సెంట్రింగ్ పనుల కోసం వచ్చిన కార్మికులు.. కన్‌స్ట్రక్షన్ సైట్‌లోనే రేకుల షెడ్డు వేసుకుని ఉంటున్నారు.

# వేములవాడ రాజన్న సేవలో మోడీ

మొదటిపేజీ తరువాయి...



అనంతరం వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోని మహానందికి పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు కూడా పూజలు నిర్వహించిననంతరం ఆలయంలో ప్రదక్షిణ చేస్తూ రాజరాజేశ్వర స్వామి గర్భాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆలయ ప్రధాన అర్చకులు మోదీకి తిలకధారణ చేసి స్వామివారికి పుష్పార్చనలు నిర్వహించారు. తదనంతరం ప్రధాని మోదీ హారతి కళ్లకు అద్దుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు, వేద పండితులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వేద ఆశీర్వచనం అందజేశారు. ఆపై శాలువా కప్పి సన్మానించారు. స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇక తిరుగుపయనం అయ్యే క్రమంలో క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు అభివాదం చేస్తూ, వందనం చేస్తూ బయటకు వచ్చారు. ప్రత్యేక హెలికాప్టర్ లో వేములవాడ బహిరంగ సభకు బయలుదేరారు. ప్రధాని రాకతో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

# అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి...

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కల్వకుర్తి రోడ్ షో లో పాల్గొని కేటీఆర్ ప్రసంగించారు. స్కూటీలు లేవు గాని...కాంగ్రెసోళ్ల లూటీ మాత్రం మొదలైంది. సిగ్గు లేకుండా ఐదు గ్యారంటీలు అమలు చేసిన అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. లంకెబిందెల ఉంటాయనుకొని వచ్చినా అని అంటున్నాడు. దొంగలు కదా లంకెబిందెల కోసం వెతికేది. రేవంత్ రెడ్డివి అన్ని రోత మాటలే. ఆయన మాటలు వింటుంటే ఈయన మన ముఖ్యమంత్రా అని బాధనిపిస్తోంది. మెడల పేగులు వేసుకుంటా, జేబుల కత్తెర పెట్టుకుంటా అని అంటాడు. సీఎం చేసే పనులా అవి? కాంగ్రెస్ కు ఓటు వేస్తే మేము ఏ హామీలు అమలు చేయకున్నా సరే ప్రజలు మాకే ఓటు వేశారని రేవంత్ రెడ్డి అంటాడు. హామీలు అమలు చేయకపోయినా ఓటు వేస్తే కచ్చితంగా ఇచ్చిన హామీలను ఎగ్గొడతాడు. చోటా భాయ్ కాంగ్రెస్, బడే భాయ్ బీజేపీతో మనకు పోటీ అని అన్నారు. మో అంటే నరేంద్రమోడీ కాదు...నమ్మించి మోసం చేసే వ్యక్తి. రైతుల ఆదాయం డబుల్, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ఐదు ట్రిలియన్ డాలర్లు, బు÷-లలెట్ ట్రైన్ అన్నాడు. ఒక్కటైనా అయ్యిందా? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇయ్యలే. కృష్ణా నీళ్ల వాటా తేల్చలేదు. ఒక్క పని చేయకుండానే ఓటు వేయమంటారు. ఎందుకంటే గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ గారు కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులను పూర్తి చేసిండు. వాటికి కూడా దేవుళ్ల పేర్లు పెట్టిండు. బీజేపోళ్లు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర కూడా చేస్తున్నారు. అబ్ కీ బార్ 400 అంటున్నారు బీజేపోళ్లు. మరి ఆయన మళ్లీ గెలిస్తే పెట్రోల్, డీజిల్ ను రూ.400 చేస్తడు. సిలిండర్ 1200 లు చేసిన సరే ప్రజలు నాకే ఓటు వేస్తరని ధరలు మరింత పెంచుతాడు. మోదీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్? ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసివంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ.పద్నాలున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. పేదలను కొట్టిండు. పెద్దలకు పెట్టిండు. కాకులను కొట్టిండు...గద్దలకు పెట్టిండు. సరిగ్గా ఐదు నెలల కింద జైపాల్ యాదవ్ అన్నను గెలిపించాలని కోరాం. కానీ మీకు ఏం కోపం వచ్చిందో గెలిపియలే. మా ఎమ్మెల్యే ఓడిపోతాడు కానీ..కేసీఆరే సీఎం అవుతారని భావించారు కదా? కల్వకుర్తిలో గతంలో పార్టీ తరఫున ఏమైనా తప్పులు జరిగి ఉంటే మనసులో నుంచి వాటిని తీసేయండి. కరెంట్ కష్టాలు, మోటార్లు కాలే సమస్య మొదలైందా? మార్పు బాగుందా? అని అన్నారు.

# ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లలో కోతకు కాంగ్రెస్ కుట్ర



మతపరమైన రిజర్వేషన్లకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను లాక్కుని ముస్లింలకు ఇచ్చేందు కు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తీరుతో ఓబీసీలకు నష్టం జరుగుతుందన్నారు. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కట్టబడి ఉన్నామని అన్నారు. ఇకపోతే అయోధ్యలో భవ్యరామమందిరం నిర్మాణం చేపట్టామని, దీనిని కాంగ్రెస్ బహిష్కరించిందని అన్నారు. రామాలయానికి తెలంగాణ నుంచే ద్వారం అందిందని గుర్తించారు. అయితే అయోధ్య కేసును తిరగ దోడాలని కూడా చూస్తోందని అన్నారు. ఇది నకెంత అవమానమో గుర్తించాలని ప్రజలను మోడీ కోరారు. ఇది మీకు సమ్మతమేనా అని ప్రశ్నించారు. అలాగే ఇంతకాలం ఆదానీ, అంబానీల జపం చేసిన కాంగ్రెస్ ఎన్నికలు రాగానే వారిగురించి మాట్లాడడం లేదని, వారి నుంచి ఎంత ముట్టచెప్పుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపోతే రాష్ట్రంలో డబుల్ ఆర్ ట్యాక్స్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇక్కడున్న ఒక ఆర్.. ట్యాక్స్ వసూలు చేసి, ఢిల్లీలో ఉన్న మరో ఆర్ కు కప్పం కడుతోందని ప్రధాని మోదీ అన్నారు. వేములవాడ రాజన్న సన్నిధిలో జరిగిన సభలో మోదీ నిప్పులు చెరిగారు. బీజేపీ వేములవాడ సభలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌పై ప్రధాని మోదీ చెలరేగిపోయారు. తెలంగాణ గట్టు మీద తమ ప్రత్యర్థులిద్దరూ ఒక్కటేనని చాటడానికి ఉదాహరణలు, పంచ్‌లతో ప్రధాని మోదీ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. కలెక్షన్లలో ట్రిపుల్ ఆర్ సినిమాని డబుల్ ఆర్ ట్యాక్స్ మించిపోయిందని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ట్రిపుల్ ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. డబుల్ ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే ఆ విలువను దాటేసిందన్నారు. డబుల్ ఆర్ టాక్స్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలన్నారు.

మొదటిపేజీ తరువాయి...

అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములంటూ ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇందుకు రెండు ఉదాహరణలు చెప్పారు.. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్-అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కామ్‌పై చర్యలు తీసుకోవట్లేదని ప్రధాని మోదీ ఆరోపించారు.అందుకే అవినీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ తోడుదొంగలని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో వ్యవసాయ, ఆర్థిక సంఘాలని అణచివేసిందని.. మోదీ అన్నారు. ప్రజల ఆశీర్వాదం తో ఐదవ పెద్ద అర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని.. 360 అర్టికల్ రద్దు, రక్షణ అయుధాలు దిగుమతి స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగామని వివరించారు. మే 13న తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాపాలను కడిగి ఖతం చేయాలని..కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్ బీజేపి అభ్యర్థులను గెలిపించాలని మోదీ కోరారు. ఈ మేరకు అబ్యర్థులను వేదికపై ప్రజలకు పరిచయం చేశారు. వీరిని గెలిపిస్తే నేరుగా తనకు మద్దతు తెలిపనట్లని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి మోడీ వచ్చి వెళ్లారని, తన నమస్కారం తెలిపి ఓటు అడగాలన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమేనని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా, ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని చెప్పారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో భాజపా అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైం దన్నారు. ఇక్కడ ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని వ్యాఖ్యానించారు. 'దక్షిణ కాశీ భగవానుడు శ్రీరాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే వచ్చాను. మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చాం. ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటు న్నాం. కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైంది. ఇక్కడ భారాస ప్రభావం మచ్చుకైనా కనిపించట్లేదు. కాంగ్రెస్, భారాసలకు కుటుంబమే తొలి ప్రాధాన్యత.. భాజపా మాత్రం దేశానికే తొలి ప్రాధాన్యం ఇస్తుంది. 'కుటుంబం వల్ల.. కుటుంబం చేత.. కుటుంబం కోసం..' ఈ నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయి. భారాస, కాంగ్రెస్ రెండూ ఒకటే.. నాణెళినికి బొమ్మాబొరుసులాంటివి. అవి అవినీతి పార్టీలు. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని కాలరాశాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ప్రజల కలలు సాకారమవుతాయని అందరూ భావించారు. కానీ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కుటుంబ లబ్ది కోసమే భారాస పనిచేసింది. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ కూడా కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసింది. వంశపారంపర్య రాజకీయాలతో దోపిడీ చేసింది. మాజీ ప్రధాని పీవీని కూడా ఆ పార్టీ అవమానించింది. ఆయన పార్థివ దేహాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి అనుమతించలేదు. పీవీకి భారతరత్న ప్రకటించి భాజపా గౌరవించింది. దేశానికి ఆయన చేసిన సేవ ఎంతో ఉన్నతమైంది. పీవీ కుటుంబంలోని మూడు తరాల సభ్యులను కలిశాను. వారి నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నా. అవినీతిలో కాంగ్రెస్, భారాసది ఫెవికాల్ బంధం. ప్రజల ముందు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటారు. తెరవెనుక మాత్రం అవినీతి సిండికేట్‌గా మారుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులో కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.. అధికారంలోకి వచ్చాక ఆ అవినీతిపై దర్యాప్తు చేయట్లేదు. తెలంగాణ నుంచి దిల్లీ వరకు దేశవ్యాప్తంగా ఆర్ఆర్ ట్యాక్సుపైనే చర్చ జరుగుతోందని మోదీ అన్నారు. ఇక్కడి నుంచి నేరుగా హన్మకొండ సమీపంలోని మడికొండలో నిర్వహించాన సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు దూసుకెళ్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.ఎన్డీఏ కూటమికే ప్రజలు పట్టం కట్టబోతున్నారని అన్నారు. దేశం తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లొద్దన్నారు. కాకతీయ సామ్రాజ్య ప్రతీక వరంగల్.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఈ నగరాన్ని కాపాడాలన్నారు. వరంగల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరబోతోందని చెప్పారు. నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే సీట్లు చూడాలంటే భూతద్దం సరిపోదని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా కూటమితో ఏడాదికో ప్రధాని మారుతారని చెప్పారు. ఏడాదికో ప్రదాని ఉంటే.. దేశం బాగుపడుతుందా? అని ప్రశ్నించారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దేశం ఆగం అవుతుందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ సమస్యలు ఉంటాయన్నారు. కుంభకోణాలు, అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని చెప్పి.. దాన్ని పంద్రాగస్టుకు తీసుకెళ్లారని.. దేవుడిపై ఒట్లు వేస్తున్నారని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. తెలగాణ కోసం బలిదానాలు చేసిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ ఇచ్చిందా?, ప్రతి మహిళ ఖాతాలో రూ.2500 జమ చేసిందా అని ప్రశ్నించారు. అమరవీరుల కుటుంబాలకు ఇస్తామన్న 250 గజాల జాగ ఏమైందని ప్రధాని నిలదీశారు. రాష్ట్రంలో పవర్ కట్స్, నీళ్ల కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఇక్కడి నుంచి నిలబడ్డ వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేశ్, డాక్టర్ సీతారామ్ నాయక్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అలాగే వేముల వాడ సభలో బండి సంజయ్, గోడం నగేశ్, గోమాస శ్రీనివాస్‌లను ప్రజలకు చూపుతూ అత్యదిక మెజార్టీతో గెలిపించాలన్నారు. వీరిని తన ప్రతినిధులుగా గుర్తించాలన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# క్షేత్రస్థాయిలో రోడ్ షోలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం

**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:** రాష్ట్రంలో ఓ వైపు ఎండలు మండుతుండగా మరోవైపు పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఎన్నికలకు గడువు 5 రోజులు మిగిలి ఉండగా ప్రచార గడువు మరో మూడు రోజులలో ముగియనుంది. దీంతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు నువ్వా, నేనా అనేలా ప్రజలలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో రోడ్ షోలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలిపించి ఢిల్లీకి పంపితే పార్లమెంట్‌లో తమ గళం వినిపించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీలిస్తున్నారు.

సంక్షేమపాలనతో ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు లోక్ సభ ఎన్నికలలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రాధేయపడుతుండగా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి మరోమారు ఓటు వేసి హ్యాట్రిక్ అధికారాన్ని కట్టబెట్టాలని బీజేపీ ప్రజా క్షేత్రంలోకి వెళ్తోంది. ప్రగతి పాలనను కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నేతలు ఓటర్లను కోరుతున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు ఆరాటపడుతున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ, కాంగ్రెస్ జాతీయ నాయకులు గ్రేటర్ పరిధిలో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి తమ పార్టీకే ఓటు వేయాలని ఓటర్లను వేడుకుంటున్నారు. ఇక ఎంఐఎం, బీఆర్ఎస్‌తో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిగా మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల ప్రచారంపైనే ఆధారపడ్డారు. ఇంటింటికి ప్రచారం చేస్తున్నా తమ పార్టీ అగ్రనేతలతో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఎంఐఎం పూర్తిగా పార్టీ అధినేత అసదుద్దీన్, ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌లపైనే ఆధారపడింది. మొత్తం మీద పోలింగ్ గడువు సమీపిస్తుండగా అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం స్పీడ్ పెంచి ముందుకు సాగుతున్నాయి. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని గత రెండు పర్యాయాలుగా వరుసగా బీజేపీ గెలుస్తూ వస్తోంది. ఈ పర్యాయం కూడా గెలుపు కోసం బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరాటపడుతుండగా ఎలాగైనా రాబోయే ఎన్నికలలో కమలం పార్టీ నుంచి లష్కర్‌ను లాగేసుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రయత్నిస్తున్నాయి.

హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో సుమారు 40 ఏండ్లుగా ఎంఐఎం ఏకచత్రాధిపత్యంగా గెలుస్తూ వస్తోంది. ఈ ఎన్నికలలో ఎంఐఎంకు చెక్ పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు భావిస్తున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ అభ్యర్థి మాధవీలత హిందూ ఓటర్లతో పాటు మైనార్టీ ఓటర్లపై కూడా దృష్టిపెట్టారు. పార్టీలకు అతీతంగా పాతబస్తీని అభివృద్ధి చేస్తామని ఓట్లడుగుతుండడంతో మైనార్టీలు కూడా ఆమె పట్ల ఆసక్తి చూపుతునట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పర్యాయం ఈ నియోజకవర్గం ఫలితం ఎలా ఉంటుందోనని అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్ని ఓట్లు పోలవుతాయనేది చర్చనీయాంశంగా మారింది.

# గ్రేటర్ లో పట్టు ఎవరిది



**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:** విశ్వనగరం హైదరాబాద్, రాష్ట్రంలో మూడవ వంతు జనాభా, కోటికి పైగా ఓటర్లు, 24 అసెంబ్లీ, మూడు పార్లమెంట్ స్థానాలు, అన్ని రాష్ట్రాల ప్రజలు ఉండే ఓ మినీ భారతం. తెలంగాణలో కీలకమైన గ్రేటర్ పై పట్టు సాధించడానికి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం నగరంలో రాజకీయ పరిణామాలు మారాయి. అధికార మార్పు నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో గ్రేటర్ వాసులు ఎవరిని ఆదరిస్తారు ? ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో.. అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మరింది. గతంలో భాగ్యనగరంలో మూడు ప్రధాన పార్టీలకు సమానమైన బలాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పలువురు ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, ద్వితీయ శ్రేణి లీడర్లు హస్తం కండువా కప్పుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ బలం పెరిగింది. ఈ నేపథ్యంలోనే బలమైన అభ్యర్థులను గెలుపు బరిలో దింపిన కాంగ్రెస్ భారీ విజయం కోసం వ్యూహాలు రచిస్తోంది. క్షేత్రస్థాయి ప్రచారంతో పాటు వ్యాపారులు, ఐటీ ఉద్యోగులు, కాలనీ సంఘాలు, డ్రైవర్లతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో ఎవరి పంథాలో వారు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్‌లో పట్టు పెంచుకునేందుకు ఎమ్మెల్యే దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నుంచి బరిలో దింపింది. ఇటీవల హస్తం గూటికి చేరిన మాజీమంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి సునీతారెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తున్నారు. మల్కాజ్ గిరి నుంచి బీఆర్ఎస్ కు చెందిన పలువురు నేతలు పార్టీలో చేరడంతో స్థానికంగా పార్టీ బలపడుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో నగర ఓటర్లు తమకు అనుకూలంగా ఉంటారని బీజేపీ బలంగా విశ్వసిస్తోంది. బీజేపీ విజయానికి మోదీ మానియా కృషి చేస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలా ఎవరి ధీమా వారిదే అన్నట్లు పార్టీల నేతలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మరి గ్రేటర్ ఓటర్లు ఎవరి వైపు ఉంటారో వేచి చూడాల్సిందే.

## బిజెపి కాంగ్రెస్ ల మోసపూరిత హామీలు నమ్మకండి

**-బోయినపల్లి ని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**-హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస**



**హుస్నాబాద్ ప్రభాత సూర్యుడు:** బిజెపి కాంగ్రెస్ రెండు పార్టీలు మోసపూరితమైన మాటలు అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపిస్తూ హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని మిర్జాపూర్ జిల్లాల గడ్డ తదితర గ్రామాలలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా ఆమె తన అనుచరులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ... ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలో వచ్చి ఏ ఒక్క గ్యారెంటీ హామీలు అమలు చేయలేని ప్రభుత్వం ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు ఇంతకుముందు బండి సంజయ్ ఐదు సంవత్సరాలు ఎంపి గా ఉండి ఏ గ్రామాల్లో కూడా తిరగలేదని అలాంటి వారికి ఓట్లు వేసి మోసం చేసుకోవద్దని ప్రజలను విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బండి రమణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పొన్నబోయిన శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కనకయ్య రజినీకాంత్, బాబు, సూరంపల్లి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# కమ్యూనిస్టుల ఉనికి పోరాటం



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్యుడు:** సుత్తి, కొడవలి గుర్తుతో ఎన్నో పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ.. ఇప్పుడు సుత్తి, కొడవలి గుర్తు కోసమే పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్ట్ ఉద్యమాలన్నీ 'ఎరుపు రంగు, సుత్తి, కొడవలి, నక్షత్రం' గుర్తుతోనే జరిగాయి. రష్యన్ విప్లవం తరువాత, సోవియట్ యూనియన్‌కు చెందిన ఈ చిహ్నం.. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన అనేక కమ్యూనిస్ట్ పార్టీల గుర్తుగానూ మారిపోయింది. భారత్‌లోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) గుర్తు కూడా అదే సోవియట్ చిహ్నం నుండి తీసుకున్నారు. సీపీఎం గుర్తులో ఉండే కొడవలి రైతులను సూచిస్తే, సుత్తి కార్మికులను, నక్షత్రం విప్లవం, కమ్యూనిస్ట్ భావజాలాన్ని సూచిస్తుంది. అయితే, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఈ గుర్తు సీపీఎంకు దక్కకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. సీపీఐ ఇటీవలే జాతీయ పార్టీ హోదాను కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 'సీపీఎం'కు సైతం ఇదే గండం వెంటాడుతోంది. భారత్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న కమ్యూనిస్ట్ పార్టీలు ఇప్పుడు క్రమంగా మరుగున పడుతున్నాయి. 2004లో వామపక్షాలకు లోక్‌సభలో 59మంది ఎంపీలు ఉండగా, ఇప్పుడు ఐదుగురు మాత్రమే ఉండటం గమనార్హం. పశ్చిమ బెంగాల్, త్రిపురలోనూ తమ పట్టును కోల్పోయాయి. వామపక్షాల నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పుడు కేరళలో మాత్రమే ఉంది. కమ్యూనిస్ట్ పార్టీ మొదటి ఎన్నికల నుండి భారతదేశంలోని ప్రధాన పార్టీలలో ఒకటిగా ఉండేది. ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి పార్టీగా కూడా నిలిచింది. కమ్యూనిస్టు పార్టీ చీలిక తర్వాత 1964లో సీపీఎం ఏర్పడింది. ఇది క్రమంగా లెఫ్ట్ బ్లాక్‌లో అతిపెద్దదిగా మారింది. 2004వరకు ఎన్నికల్లో ప్రభావం చూపించిన సీపీఎం.. 2009 నుంచి 2019 మధ్య పశ్చిమ బెంగాల్, త్రిపురలో క్రమంగా పట్టు కోల్పోయింది. 2009 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఎం పశ్చిమ బెంగాల్‌లో 26, కేరళలో 12, తమిళనాడు, త్రిపురలో రెండేసి, ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి సహా 43 స్థానాలను గెలుచుకుంది. ఆ ఎన్నికల్లో పార్టీ దేశవ్యాప్తంగా 5.66శాతం ఓట్లను సాధించింది. 2009 నాటికి సీపీఎం లోక్‌సభ స్థానాలు 16కు తగ్గాయి. బెంగాల్‌లో తొమ్మిది, కేరళలో నాలుగు, త్రిపురలో రెండు, తమిళనాడులో ఒక సీటు గెలుచుకుంది. కానీ, ఓట్ల శాతంలో (5.33%) మాత్రం అంతగా తగ్గుదల కనిపించలేదు. ఇక, 2014 లోక్‌సభ ఎన్నికల్లో, సీపీఎం కేవలం తొమ్మిది స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. కేరళలో ఐదు, బెంగాల్, త్రిపురలలో రెండు సీట్లు. అయితే, ఈసారి ఆ పార్టీ ఓట్ల శాతం 3.6శాతానికి పడిపోయింది. ఇక, 2019 ఎన్నికల్లో సీపీఎంకు కోలుకోలేని దెబ్బపడింది. లోక్‌సభకు కేవలం ముగ్గురు ఎంపీలను మాత్రమే పంపగలిగింది. తమిళనాడు నుండి ఇద్దరు అభ్యర్థులు, అధికారంలో ఉన్న కేరళ నుండి ఒకరు మాత్రమే. బెంగాల్, త్రిపురలలో లోక్‌సభలో సీపీఎం ఎంపీల సంఖ్య జీరోగా మారింది. 2004లో 5.66% ఉన్న ఓట్ల శాతం 2019 నాటికి 1.75%కి పడిపోయింది. 2024లోక్‌సభ ఎన్నికలు సీపీఎంకు మనుగడ కోసం పోరాటంలా మారాయి. జాతీయ పార్టీ హోదా పోకూడదంటే, సీపీఐ పరిస్థితి రాకూడదంటే సీపీఎం మరిన్ని సీట్లు సాధించి, ఓట్ల శాతాన్ని పెంచుకోవాల్సి ఉంది. లేదంటే, తమ పార్టీ గుర్తు కోల్పోయే ప్రమాదం ఉంది. జాతీయ పార్టీ హోదా కోల్పోకుండా ఉండాలంటే (లేదా పొందాలంటే) కనీసం నాలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీకి రాష్ట్ర పార్టీగా గుర్తింపు ఉండాలి. లేదా దేశంలోని కనీసం మూడు రాష్ట్రాల్లో ఆ పార్టీ 2శాతం చొప్పున ఓట్లు పొందాలి. లేదా సార్వత్రిక ఎన్నికల్లో(అసెంబ్లీ లేదా లోక్‌సభ) నాలుగు అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో 6శాతం ఓట్లు.. వేర్వేరు రాష్ట్రాల నుంచి కనీసం 4 ఎంపీ సీట్లు సాధించాలి. ఇతర ప్రమాణాలు ఎలా ఉన్నా.. సీపీఎంకి లోక్‌సభలో నాలుగు ఎంపీ సీట్లు మాత్రం లేవు. ప్రస్తుతం ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్నారు. తమిళనాడు నుంచి ఇద్దరు, కేరళ నుంచి ఒకరు ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోలైన ఓట్లలో ఆ పార్టీకి 1.77శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. 25.97శాతం ఓట్లు రాగా, తమిళనాడులో 2.38శాతం ఓట్లు వచ్చాయి. సీపీఎంకు జాతీయ పార్టీ హోదా ప్రమాదంలో పడిన నేపథ్యంలో ఆ పార్టీ నేతలు అప్రమత్తమయ్యారు. ఈ ఎన్నికల్లో ఆ ప్రమాదం నుంచి గట్టెక్కాలనే పట్టుదలతో ఉన్నారు. "ఈ ఎన్నికల్లో వామపక్షాలకు అధికారిక గుర్తు(కొడవలి, సుత్తి, నక్షత్రం) ఉంది. దాన్ని కాపాడుకోవాలంటే పార్టీకి నిర్దిష్ట ఓట్ల శాతం లేదా ఎంపీలు ఉండాలి. లేని పక్షంలో ఎన్నికల సంఘం ఇచ్చే గుర్తులపైనే పోటీ చేయాల్సి ఉంటుంది" అని సీనియర్ నాయకుడు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఏకే బాలన్ ఇటీవలే వెల్లడించారు. కాగా, సీపీఎంకు ఎదురైన ఈ అస్తిత్వపు ముప్పు పార్టీ చరిత్రలోనే ఇదే తొలిసారి. ఈ ప్రమాదం నుంచి బయటపడేందుకు తమ ఏకైక కంచుకోట అయిన కేరళలో ఓటు షేరింగ్‌ను పెంచుకోవడంపై దృష్టి సారించింది. పరిమిత ప్రభావం ఉన్న ప్రాంతాల్లో వామపక్ష స్వతంత్రులను రంగంలోకి దింపడం వంటి మునుపటి వ్యూహాల మాదిరిగా కాకుండా, సీపీఎం ఇప్పుడు కేరళలోని 20 లోక్‌సభ స్థానాలకుగానూ 15స్థానాల్లో తమ అధికారిక గుర్తుతో పోటీ చేసింది. ఇది తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి తోడ్పడుతుందని సీపీఎం భావిస్తోంది. రెండో దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గత నెల 26న కేరళలోని మొత్తం 20 స్థానాలకూ పోలింగ్ జరిగింది. వీటి ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

**-గద్వాల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలసదన్ నందు పండ్లు పంపిణీ**
**-హాజరైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవిత**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రభాత సూర్యుడు:** రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి, ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాల సదన్ చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల పట్టణ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంట కవిత హాజరై హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం బాలసదన్ లోని అనాధ విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గంటా కవిత మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గడిచిన రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత, నేడు ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవకు పునరంకితం కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈరోజు హెన్రీ డునాంట్ జయంతి సందర్భంగా గద్వాలలోని బాలసదన్ నందు అనాధ పిల్లలతో గడిపి, వారికి పండ్లను పంపిణీ చేయడం ఎంతో అభినందనీయ మని, రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఇంకా గద్వాల జిల్లాలో పురోగతి చెందాలని, అందుకు తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక నివేదికను సీనియర్ సివిల్ జడ్జితోపాటు అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి. రమేష్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ మోహన్ రావు, జిల్లా శిశు సంరక్షక అధికారి నరసింహ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యాలయ అధికారిని శోభ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన

**అవగాహన సదస్సులో స్థానిక ఎస్సై రాములు**

**బోథ్, ప్రభాత సూర్యుడు:** మండల కేంద్రంలో రైతు వేదికలో బాల్య వివాహాలు బాల్యవివాహాలతో కలిగి అనార్థాలపై అవగాహన సదస్సులో స్థానిక ఎస్సై రాములు మాట్లాడుతూ... బాల్యవివాహాలు వల్ల కలిగే అనార్థాల గురించి స్పష్టంగా వివరిస్తూ మొగ్గ కంటే పూవుగా కాసినప్పుడి ఆ పువ్వుకు అందంగా ఉంటుంది అలాగే పెళ్లి చేసుకోబోయే ప్రతి మహిళ యువతీ యువకులు ముందుగా తమ యొక్క వయసు నిర్ధారణ చేసుకొని ఒక మంచి ఉన్నత స్థానంలో స్థిరపడి ఉద్యోగమ ప్రైవేటు ఉద్యోగము స్వయం ఉపాధి పొంది తమ కాలపై తమ బతుకుతామని ధీమా ఉన్నప్పుడే మంచి చెడులు ఆలోచించుకొని పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను కోరారు. 18 సంవత్సరాల లోపు మహిళలు 21 సంవత్సరాల్లోపు పురుషులకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని. పెళ్లి చేసుకునే వారు ఎవరైనా సరే మహిళలకు 18 సంవత్సరాలు పురుషులకు 21 సంవత్సరాలు ఉంటేనే వారికి పెళ్లికి అర్హత ఉంటుందని అన్నారు. చట్టం ప్రకారం చట్టాన్ని ఉలగించి ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే



పెళ్లి చేసి వారి యొక్క కుటుంబంలోని సభ్యులతో పాటు పురోహితుడు పెళ్లి చేసుకునేవారు పెళ్లి చేయించేవారు వధువు వరువుల చుట్టాలు బంధువులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది అన్నారు. ప్రతి ఒక్క యువతి యువకులు దేశ భవిష్యత్తు కోసం రాబోయే తరాల కోసం పది మంది కి ఆదర్శంగా పెళ్లి జంట ఉండాలంటే ప్రతి ఒక్కరు విద్య అనే ఆయుధాన్ని చదువుకొని విద్యావంతులై మంచి ఉద్యోగులలో ప్రైవేటు ఉద్యోగులలో స్థిరపడి అప్పుడే పెళ్లిళ్లు చేసుకుంటే వారి కుటుంబాలు పిల్లలు హాయిగా జీవించే అవకాశం ఉంటుందని అన్నారు. కొన్ని కుటుంబాలలో పేదరికం వల్ల చిన్న వయసులని పెళ్లి చేయడం వల్ల పెళ్లి చేసుకుని వధువుకు రాబోయే రోజులలో ఆమె ఆరోగ్యంతో పాటు పుట్టబోయే పాప వికలాంగులాగా అనారోగ్యంతో పుడతారని తల్లి పుట్టబోయే కొడుకు తల్లి ఆరోగ్యనీ సహకరించకపోతే పాపా తల్లితో సహా మరణించె ఆకాశముంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పెళ్లి అనే రెండు అక్షరాలలో 100 సంవత్సరాలకు భార్యాభర్తలకు సంబంధించిన పెళ్లి జంట వాళ్ళ కుటుంబం జీవితం ఆధారపడి ఉంటుందండి అన్నారు. ఒకటికి పది సార్లు వెళ్లి అనే రెండు అక్షరాలలో మంచి చెడులు తెలుసుకొని నేటి యువతీ యువకులు పెళ్లిళ్లు చేసుకోవాలని విద్యార్థినులను కోరారు. బాల్య విహాలు చేసుకునే వారిపై చేసే వారి పైన చట్టం చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి ఉద్యోగులు ఐకెపి ఉద్యోగులకు అధికారులకు కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల విద్యాధికారి భూమారెడ్డి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆరోళ్ల సతీష్ ఈజీఎస్ ఏపీవో జగదీ రావు ఎంపీఓ మహేందర్ ఐకెపి ఎపిఎం మాధవ్ బోథ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రేమల మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మాసం అనిల్ పక్షి ప్రేమేకుడు జక్కాల వెంకటేష్ ఐకెపి సిసిలు లక్ష్మయ్య గంగాధర్ శకుంతల మౌనిక పోసాని విజయలక్ష్మి గంగాధర్ సుభద్ర వివో ఏలు గంగామణి జలపతి భీంరావ్ దేవిదాస్ అంగనవాడి వర్కర్లు కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలువాడల్లో కాంగ్రెస్ పార్టీ నేత షాకీర్ ప్రచారం

**మెట్ పల్లి ప్రభాత సూర్యుడు:** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షాకీర్ ఆధ్వర్యంలో పలువార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు.. మంగళవారం పట్టణంలోని ఐపివార్డు, కోర్టు ప్రాంతం, అయ్యప్ప టెంపుల్ ప్రాంతంతో పాటు రబ్బానీపుర, ప్రాంతంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ టీ. జీవన్ రెడ్డికి పలు వాడల ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సుస్థిరంగా ప్రభుత్వ పాలన చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. వార్డులు, నియోజకవర్గాలు బాగుండాలంటే అసలైన నాయకున్ని ఎన్నుకుంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. టి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులసీరామ్, శమ, విజయ, నరసమ్మ , కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# కాంగ్రెస్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

## అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాద చేతుల్లోకి ఎంపి ధర్మపురి అర్వింద్ హెచ్చరిక



**నిజామాబాద్, ప్రభాత సూర్యుడు:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెర్రరిస్ట్ సంస్థలన్నీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయని తెలిపారు. ముస్లింలంతా కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని సిమి ( స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా ) ప్రకటించిందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ధర్మపురి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలు బీజేపీకి, టెర్రరిస్టులకు మధ్య జరుగుతున్నాయనే సందేహాలు కలుగుతున్నాయని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. నిషేధిత సంస్థ సిమిపై 15 టెర్రరిస్ట్ కేసులు కూడా ఉన్నాయని వెల్లడించారు. పీఎఫ్ఐ, సిమికి కాంగ్రెస్ మాతృసంస్థగా మారిందని విమర్శించారు. ఆ రెండు సంస్థలు కూడా కాంగ్రెస్‌కు ఫండింగ్ చేస్తున్నాయని ఆరోపించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని ఆ సంస్థలే కంట్రోల్ చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల పీఎఫ్ఐకి అడ్డాగా, బోధన్ నకిలీ పాస్‌పోర్టులకు అడ్డాగా మారిందని అన్నారు. ఇలాంటి వారపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ సకల అవలక్షణాలు కూడా వస్తాయని అన్నారు. కేవలం కుటుంబ పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోందని మండిపడ్డారు.



# కాంగ్రెస్, బిజెపిలది ఒడిసి పోయిన కథ

-ప్రభాత సూర్యుడు ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు - ప్రభాత సూర్యుడు:** కాంగ్రెస్ బిజెపిల కథ ముగిసిపోయిందని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి పి.వెంకట్రామా రెడ్డి భారీ మెజారిటీతో గెలుస్తున్నారడని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రభాత సూర్యుడు చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావుతో మాట్లాడుతూ.. కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు అర్థమైందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అమలు చేయలేని ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందని, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ర???తులకు ఎకరానికి అదనంగా 5000 కలిపి పదివేల రూపాయలను రైతుబంధు ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కల్లబొల్లి మాటతో మోసం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ప్రజలకు కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. పంట పొలాలకు సాగునీరు అందించక పొలాలను బీడు భూములుగా మార్చారిని విమర్శించారు. కాంగ్రెస్ కలహాల కుటుంబమని, వాళ్ల కలహాలతోనే కాలయాపన చేసి ప్రజలకు మొండి చేయి చూపిస్తారని అన్నారు. పదేండ్ల మోడీ పాలనపై ప్రశ్నించగా..మోడీ తెలంగాణకు చేసింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై సంపూర్తి అవగాహనతో క్లియర్ విజన్ ఉన్న నాయకుడు కెసిఆర్ అని, కేసిఆర్ పాలనతో ఎన్నో వ్యయప్రయాసాలు ఎదురైనా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని, అభివృద్ధి జాబితాలో దేశంలోనే తెలంగాణాను ప్రథమ స్థానంలో నిలబెట్టారని కొనియాడారు. మతసామరస్యంతో, సోదర భావాలతో కలిసి మెలిసి ఉంటున్న ప్రజల మధ్య మతం చిచ్చు ఒకవైపు, రిజర్వేషన్ రద్దు పేరుతో మరో చిచ్చు పెడుతూ.. అబ్ కీ బార్ 400 పార్ అనే నినాదంతో ముస్లీం, మైనారిటీ వర్గాలను మోసం చేసే ప్రయత్నం బిజేపి చేస్తుందిని విమర్శించారు. ముస్లింల 4% రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని ప్రధాని మోదీ, అమిత్ షాలు బాహాటంగా మాట్లాడుతున్నారని, దీంతో ముస్లీంలందరు బిజెపికి వ్యతిరేకంగా బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటు వేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరువు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ తీసుకువచ్చి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. కెసిఆర్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్దిని గుర్తుచేస్తూ కారు గుర్తు కు ఓటు వేయాలని మహిళా కార్యకర్తలు గడప గడప విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. మహిళలు హారతులతో ఆదరిస్తున్నారిని, మా ఓటు కారుకే అంటూ భరోసానిచ్చి పార్టీనీ, కేసిఅం ను దీవిస్తున్నారని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించి ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మంచి కలెక్టర్ అనే పేరున్న వ్యక్తి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డని, జల్లా ప్రజలతో సత్సంబంధాలు ఉన్న వెంకట్రామి రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు అని ధీమా వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌ల పెంటిగ్ బిల్లుల ప్రస్తావన తీసుకరాగా గూడెం మహిపాల్ రెడ్డి సమాధానం చెబుతూ పటాన్ చెరువు నియోజకవర్గంలో 475 కోట్ల జిహెచ్ఎంసి, హచ్ఎండిఏ, ఆర్ఎండి, పిఆర్, పనుల బకాయిలు పెండిరగ్‌లో ఉన్నాయని కాంగ్రేస్ ప్రభుత్వం కక్ష పూరితంగా ఆ నిధులను విడుదల చేయడంలేదని రేవంత్ రెడ్డి సర్కారుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల తరువాత అట్టి నిధులను విడుదల చేయకపోతే కోర్టులను ఆశ్రయించి న్యాయపోరాటం చేసి బాధిత కాంట్రాక్టర్లను ఆదుకుంటామని అన్నారు. కాంట్రాక్టర్లు అధిక వడ్డీలకు తెచ్చి పనులు చేశారని కొన్ని పనులు మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి శివ నగర్ చౌరస్తా వరకు 47 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో మద్యస్థంగానే అట్టి ప్రధాన రోడ్డు పనులు ఆగిపోయాయని అన్నారు. ఏది ఏమైనా మెదక్ పార్లమెంటు సీటు మాకు ప్రతిష్టాకరమైనదని మాజీ కలెక్టర్‌ను పి.వెంకట్రామి రెడ్డిని గెలిపించుకుంటామని అన్నారు.

# బీజేపి పార్టీని ఓడిస్తేనే ఉపాధి హామీ పథకానికి రక్షణ' సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహ



**అబ్దుల్లాపూర్‌మెట్ ' ప్రభాత సూర్యుడు:** జాతీయ ఉపాధి హామీ పథకానికి రక్షణకావాలంటే జరగబోయే ఎన్నికల్లో జీజేపి పార్టీలని ఓడిరచాలని సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహ అన్నారు. మండల పరిధిలోని లష్కర్‌గూడ గ్రామంలో ఉపాధి హామీ కూలల పనులను బుదవారం పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా ఏర్పుల నర్సింహ వారితో మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో పనులు చేస్తున్న సమయంలో దెబ్బలు తగిలితే మెడికల్ కిట్టులు, వైద్య ఖర్చులకు డబ్బులు ఇచ్చేవారిని, ఎండాకాలంలో 30 రూపాయలు అదనంగా, పని సామాగ్రి, ఇతర ఖర్చులకు అదనంగా 60 రూపాయలు ఇచ్చేవారిని, కాని ఈ బీజేపి ప్రభుత్వం వాటిని తీసేయాలని కుట్రలు చేస్తుందని తెలిపారు. కూలీలకు నష్టం చేస్తున్న బీజేపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడిరచి కమ్యూనిస్టుల సహకారంతో ఇండియా కూటవిని గెలిపించాలని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో సిపిఎం పార్టీగా పోటీ చేస్తున్న, మహమ్మద్? జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుండె శివకుమార్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# కోవర్టు క్రెడిట్ నాదే

## సంచలన కామెంట్స్ తో మల్లారెడ్డి




**హైదరాబాద్, ప్రభాత సూర్యుడు:** మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.. నిజాన్ని నిర్భయంగా చెప్పడం ఆయన నైజం. మిగతా వాళ్లు ఏమనుకున్నా ఆయన పెద్దగా పట్టించుకోరు. మాట్లాడిన ప్రతీ పదం వెనుక ఆయన నవ్వడం చాలామందికి అనుమానాలుంటాయి. నిజంగా అంటున్నారా? లేక కావాలనే అంటున్నారా? లేకపోతే జోష్ నింపాలని భావిస్తారా? ఇలా రకరకాల అనుమానాలు లేకపోలేదు. కాకపోతే సోషల్ మీడియాలో ట్రెండ్ అయితేనే ఆయన నోరు విప్పుతారు. మామూలుగా నిత్యం వార్తల్లోకి ఉండేందు కు పరితపిస్తారాయన.అసెంబ్లీ ఎన్నికల తర్వాత చాలామంది నేతలు కారు దిగిపోయారు. మారిన రాజకీయాలకు అనుగుణంగా వెళ్లకుంటే తమకు లైఫ్ ఉండదని భావించి జంప్ అయిపోతున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు కూడా కాంగ్రెస్, బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు జిల్లాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కౌన్సెలర్ల వంతైంది. దాదాపుగా కారు పార్టీ వీకైందని షెడ్‌కి వెళ్లిందని ఆ పార్టీ నేతలే బలంగా చెబుతున్నారు.బీఆర్ఎస్‌లో ముఖ్యనేతల వ్యవహారశైలి వల్లే కారణమని దుమ్మెత్తిపోస్తున్నవాళ్లూ లేకపోలేదు. పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన ఎమ్మెల్యే మల్లారెడ్డి.. బీఆర్ఎస్ నుంచి చాలా మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి తానే పంపించానని ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసేసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్‌లో ఉంటూ కారు కోసం కష్టపడతారని మనసులోని మాటను బయటపెట్టారు. దీనికి సంబంధించి వీడియో వైరల్ అయ్యింది.విచిత్రం ఏంటంటే పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారాయన. మల్లన్న మాటలపై ఆ పార్టీలోని నేతలే రుసరుసలాడుతున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓడిపోతే ఎవరైనా అందులో ఉంటారా? ఈ లాజిక్‌ను మాజీ మంత్రి ఎలా మరిచిపోయారని అంటున్నారు. ఏదో కార్యకర్తల్లో హుషారు కోసం అలాగని చెప్పి ఉంటారని చెబుతున్నారు.ఇంకా నయం.. రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలను కూడా తానే పంపించానని మల్లారెడ్డి అనలేదని అంటున్నారు పలువురు నేతలు. మొత్తానికి మల్లారెడ్డి వ్యాఖ్యలు విన్నవాళ్లు మాత్రం ఖుషీగా నవ్వుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. ఏదో సరదాగా అన్నమాటలు కూడా ఒక్కోసారి మెడకు చుట్టుకుంటాయని పెద్దాయనకు బాగా తెలుసు. కాకపోతే మాటలతో మాయం చేయడం వెన్నతోపెట్టిన విద్య.

# మోదీ పక్కా లోకల్

## మరి సోనియా ఎక్కడి నుండి వచ్చిందో కాంగ్రెస్ చెప్పాలే బండి సంజయ్



**వేములవాడ, ప్రభాత సూర్యుడు:** ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న వేములవాడ జనసభలో ఎంపి బండి సంజయ్ ప్రసంగానికి ప్రజలనుంచి మంచి స్పందన వచ్చింది. ప్రధాని సాక్షిగా కాంగ్రెస్ పై పంచ్ ల వర్షం కురిపించారు బండి సంజయ్. బండి సంజయ్ పంచ్ లకు ఈలలు, చప్పట్లతో వేములవాడ జనసభ మారుమోగింది. మోదీ పేరును ప్రస్తావించినప్పుడల్లా జనాలు ఈలలతో హర్షధ్వానాలు పలికారు. బండి సంజయ్ మాట్లాడుతూ కాశీ విశ్వేశ్వరుడి ప్రతిరూపమే నరేంద్రమోదీ. దేశ చరిత్రలో తొలిసారి దక్షిణకాశీకి విచ్చేసిన నాయకుడు మోదీ మాత్రమే. మోదీ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే కుట్రను కాంగ్రెస్ చేస్తోంది. మోదీకి ఆస్తిపాస్తులు... బ్యాంకు బ్యాలెన్స్ లేవు. ప్రధాని పదవి వద్దనుకుంటే జబ్బకు సంచి వేసుకుని పోయే మహనీయుడు మోదీ. నా మోదీని కించపరుస్తున్న కాంగ్రెస్ నేతలారా...ఖబడ్దార్. నా మోదీ మొండిమొలోడు కాదు... ఈ దేశాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ను మెడలు పట్టి బయటకు గెంటేసిన జగమొండి. 370 ఆర్టికల్ ను రద్దు చేసి ఏక్ దేశ్ మే దో విధాన్...దో ప్రధాన్...దో నిషాన్ నహీ చలేగా అంటూ నినదించిన నా శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను అమలు చేసి వేలాది మంది బలిదానాలకు సార్ధకత చేకూర్చిన జగమొండి నా మోదీ. ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసి.. ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించిన జగమొండి మోదీ. హిందువుల 5 వందల ఏళ్ల నాటి కల అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట కార్యాన్ని స్వహస్తాలతో నెరవేర్చిన జగమొండి నా మోదీ . కరోనా వ్యాక్సిన్ అందించి 140 కోట్ల మంది ప్రజలకు ప్రాణాలను కాపాడిన జగమొండి నా మోదీ. మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 6 వేల కోట్లకుపైగా వెచ్చించి తెరిపించిన జగమొండి నా నరేంద్రమోదీ. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేసిన జగమొండి నా మోదీ. నరేంద్ర మోదీ 'మేడ్ ఇన్ భారత్'... మరి సోనియా మైనో, రౌల్ విన్సీ ఎవరు? ...మేడ్ ఇన్ ఇటలీ. మా భారతీయ జనతా పార్టీ మేడ్ ఇన్ ఇండియా... మీ కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది మేడ్ ఇన్ బ్రిటీష్. నా మోదీ పక్కా లోకల్. మరి సోనియా ఎక్కడి నుండి వచ్చిందో కాంగ్రెస్ చెప్పాలే. వరికి రూ.500ల బోనస్, తాలు, తరుగుతో పనిలేకుండా వడ్లు కొనమని అడిగితే మన చేతికి ఇచ్చింది గాడిద గుడ్డు. రైతులు, కౌలు రైతులకు 15వేలు, రైతు కూలీలకు 12 వేలు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. విద్యార్థులకు రూ.5లక్షల కార్డు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. వృద్దులకు, నిరుద్యోగ భ్రుతి రూ.4 వేల పెన్షన్ అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. మహిళలకు 2,500లు అడిగితే ఇచ్చింది గాడిద గుడ్డు. అసలు కాంగ్రెస్ మ్యానిఫెస్టోనే పెద్ద గాడిద గుడ్డు. ఆ పార్టీ గుర్తు హస్తం కాదు... గాడిద గుడ్డు మాత్రమే. అరడుగుల బుల్లెట్ మన నరేంద్ర మోడీ. ఆరు గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ చోర్ బ్యాచ్. అరడుగుల బుల్లెట్ మోదీ కావాలా?? లేక చోర్ బ్యాచ్ కాంగ్రెస్ కావాలా? మోదీ ఏ పని చేపట్టినా వాళ్ల అమ్మ ఆశీస్సులు తీసుకుని బయటకువస్తారు. ఇప్పుడు వారికి అమ్మ లేరు. మనమంతా మోదీ పక్షాన ఉంటూ ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేసుకుందామని అన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215